అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

## 29న వరంగల్ కు నితిన్ నబీన్

- బీజేపీ జాతీయ అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- వరంగల్ నగర కార్యాలయంలో వివిధ విభాగాలతో సన్నాహక సమావేశం

02



శుక్రవారం, 26, జూన్ 2026 | సంపుటి : 03 | సంచిక : 133 | పేజీలు : 05 | వెల ₹5

# అభివృద్ధి బాటన వర్ధన్నపేట

## మౌలిక వసతులు కల్పించే దిశగా పక్కా ప్రణాళికతో ముందుకు



**అక్షరదర్బార్, హనుమకొండ :**

వర్ధన్నపేట గతంలో నిర్లక్ష్యానికి గురైంది. ఈ నేపథ్యంలో తాను ఇక్కడి నుంచి అసెంబ్లీకి ఎన్నికైనప్పటినుంచి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాను. పక్కా ప్రణాళికతో మౌలిక వసతులు కల్పించే దిశగా ముందుకు వెళుతున్న. ఈ క్రమంలో వర్ధన్నపేట అభివృద్ధి బాట పడుతుంది. ఇక్కడ వివిధ అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే ప్రభుత్వం సుమారు రూ.300 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు కానున్నాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు, ఏటీసీ, మినీ స్టేడియం, డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్, కోర్టు, బంజారా భవన్, ఇందిరా మహిళా శక్తి మినీ రైస్ మిల్, సబ్ జైలు, వంద పడకల ఆసుపత్రితో వర్ధన్నపేట రూపు రేఖలు మారబోతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కూడా జరగనుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం 'అక్షరదర్బార్' తో మాట్లాడారు. ఏమన్నారంటే ఆయన మాటల్లో..

- ఇప్పటికే వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.300 కోట్లు మంజూరు
- త్వరలోనే యంగ్ ఇండియా స్కూల్, వంద పడకల ఆసుపత్రి పనులు షురూ
- రూ.45 కోట్లతో ఏటీసీ, రూ.2 కోట్లతో మహిళలకు మినీ రైస్ మిల్, రూ.2 కోట్లతో ఎస్టీలకు బంజారా భవన్
- మినీ స్టేడియం, సబ్ జైల్, డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ కు నిర్ణయం
- త్వరలో పాత మున్సిపాలిటీ ఆఫీసులో కోర్టు ప్రారంభం
- మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.20 కోట్లు
- మామునూరు వద్ద ఈవీ బస్ డిపో ఏర్పాటుకు సన్నాహాలు
- 'అక్షరదర్బార్' తో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- ఇంటింటి గణన ఫారంలో తన కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసిన కలెక్టర్


02

## కల్తీ పచ్చళ్ల తయారీ కేంద్రం గుట్టురట్టు

టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి.. ఒకరి అరెస్ట్ 02

రూ. 2.25 లక్షల విలువైన నిల్వలు స్వాధీనం





## వరంగల్‌లో దారుణం

ఎనిమిదేళ్ల బాలుడిపై మైనర్ లైంగిక దాడి 03

రామన్నపేటలో ఘటన.. నిందితుడిపై కేసు నమోదు



## ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ 03

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- ఇంటింటి గణన ఫారంలో తన కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసిన కలెక్టర్

అక్షరదర్బార్, హనుమకొండ: ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన 'ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తన కుటుంబ సభ్యుల వివరాలను ఇంటింటి గణన ఫారంలో స్వయంగా నమోదు చేసి అధికారులకు అందజేశారు.

**జూలై 24 వరకు ఇంటింటి గణన**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటి గణన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడంతో పాటు గణన ఫారాలను అందజేస్తారని చెప్పారు.

**వివరాల్లో తప్పుల్లేకుండా చూసుకోవాలి..**

ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, కుటుంబ వివరాలు, ఇతర సమాచారంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారాన్ని అందించి, గణన ఫారాలను పూర్తిగా నింపి ఇవ్వాలని సూచించారు.

**అందరి సమన్వయంతోనే విజయం**

ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ విఠల్, ఆర్ఐ దశరథ రాంరెడ్డి, సూపర్‌వైజర్, బీఎల్‌వో విజయ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి బాటన వర్ధన్నపేట



## మౌలిక వసతులు కల్పించే దిశగా పక్కా ప్రణాళికతో ముందుకు

- ఇప్పటికే వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.300 కోట్లు మంజూరు
- త్వరలోనే యంగ్ ఇండియా స్కూల్, వంద పడకల ఆసుపత్రి పనులు షురూ
- రూ.45 కోట్లతో ఏటీసీ, రూ.2 కోట్లతో మహిళలకు మినీ రైస్ మిల్, రూ.2 కోట్లతో ఎస్టీలకు బంజారా భవన్
- మినీ స్టేడియం, సబ్ జైల్, డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ కు నిర్ణయం
- త్వరలో పాత మున్సిపాలిటీ ఆఫీసులో కోర్టు ప్రారంభం
- మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.20 కోట్లు
- మామునూరు వద్ద ఈవీ బస్ డిపో ఏర్పాటుకు సన్నాహాలు
- 'అక్షరదర్బార్' తో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**అక్షరదర్బార్, హనుమకొండ :** వర్ధన్నపేట గతంలో నిర్లక్ష్యానికి గురైంది. ఈ నేపథ్యంలో తాను ఇక్కడి నుంచి అసెంబ్లీకి ఎన్నికైనప్పటినుంచి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాను. పక్కా ప్రణాళికతో మౌలిక వసతులు కల్పించే దిశగా ముందుకు వెళుతున్న. ఈ క్రమంలో వర్ధన్నపేట అభివృద్ధి బాట పడుతుంది. ఇక్కడ వివిధ అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే ప్రభుత్వం సుమారు రూ.300 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు కానున్నాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు, ఏటీసీ, మినీ స్టేడియం, డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్, కోర్టు, బంజారా భవన్, ఇందిరా మహిళా శక్తి మినీ రైస్ మిల్, సబ్ జైలు, వంద పడకల ఆసుపత్రితో వర్ధన్నపేట రూపు రేఖలు మారబోతున్నాయని స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కూడా జరగనుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం 'అక్షరదర్బార్' తో మాట్లాడారు. ఏమన్నారంటే ఆయన మాటల్లో..

**రూ.200 కోట్లతో యంగ్ ఇండియా స్కూల్**

వర్ధన్నపేటకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసింది. దీనికోసం రూ.200 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఇటీవల శంకుస్థాపన చేశాం. ఐదు ఎకరాల్లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు కూడా వర్ధన్నపేటలో ఇటీవల శంకుస్థాపన చేసుకోవటం జరిగింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ లేకుండానే ఇక్కడ వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. కానీ తమ ప్రభుత్వం తాజాగా సుమారు ఈ ఆసుపత్రి నిర్మాణానికి సుమారు రూ.25 కోట్లు మంజూరు చేయటం జరిగింది. వర్ధన్నపేట లో ఏ టి సి కోసం ప్రభుత్వం 45 కోట్లు మంజూరు చేసింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు, వంద పడకల ఆసుపత్రి, ఏటీసీ నిర్మాణ పనులు త్వరలోనే మొదలుకానున్నాయి.

### మినీ స్టేడియం.. బంజారా భవన్

వర్ధన్నపేటలో ఐదు ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్టీల కోసం ఇక్కడ బంజారా భవన్ నిర్మాణానికి రూ.రెండు కోట్లు మంజూరయ్యాయి. ఆర్థికంగా మహిళలకు చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వర్ధన్నపేటలో రెండు ఎకరాల విస్తీర్ణంలో మినీ రైస్ మిల్ నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరు చేసింది. 10 ఎకరాల్లో సబ్ జైలు నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించాం. ఇక్కడ రవాణా శాఖ డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరయ్యాయి.

కోర్టు త్వరలో పాత మున్సిపాలిటీ ఆఫీసులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాలు ఈ కోర్టు పరిధిలోకి వస్తాయి. అలాగే మామునూరు వద్ద 5 ఎకరాల్లో ఈవీ బస్ డిపో ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఇక్కడ ఈవీ ఎలక్ట్రికల్ బస్ డిపో నెలకొల్పేందుకు ఆర్టీసీ రెడీగా ఉంది. మామునూరు కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎయిర్ పోర్ట్ రానున్న మామునూర్ మండలం కావాల్సిన అవసరం ఉంది. వర్ధన్నపేట కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని అడుగుతున్నం.

# కల్తీ పచ్చళ్ల తయారీ కేంద్రం గుట్టురట్టు

- కల్తీ పచ్చళ్ల తయారీ కేంద్రం గుట్టురట్టు
- టాస్క్ ఫోర్స్ మెరుపు దాడి.. ఒకరి అరెస్ట్
- రూ. 2.25 లక్షల విలువైన నిల్వలు స్వాధీనం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఒక అక్రమ, కల్తీ పచ్చడి తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ నకిలీ పచ్చళ్ల దందాను మట్టుబెట్టి, ఒకరిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2.25 లక్షల విలువైన కుళ్లిపోయిన ఆహార నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

**ఇల్లే కేంద్రంగా అక్రమ వ్యాపారం**

టాస్క్ ఫోర్స్ అధికారుల కథనం ప్రకారం... ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశీబుగ్గ సాయి వీధిలో ఉన్న ఓ నివాస గృహంలో అక్రమంగా పచ్చళ్లు తయారు చేస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఏసీపీ టాస్క్ ఫోర్స్ ఎ మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ బండారి రాజు, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాష్, సిబ్బంది ఆ గృహంపై ఆకస్మిక దాడి జరిపారు. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున కుళ్లిపోయిన పచ్చడి



ముడిసరుకులు, ప్రమాదకర రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ కుళ్లిపోయిన నిల్వలను చిన్న చిన్న ఆకర్షణీయమైన ప్యాకెట్లలో ప్యాకింగ్ చేసి, స్థానిక కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర చిన్న వ్యాపార కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

**భారీగా కుళ్లిపోయిన సరుకు స్వాధీనం**

ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడైన కాశీబుగ్గ నివాసి అరికెల శ్రీనివాస్ (51) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తయారీ కేంద్రం నుండి దాదాపు 2,100 కిలోల కల్తీ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 750 కిలోల టమోటా ముడిసరుకు, 900 కిలోల మామిడి ముక్కలు, 200 కిలోల నిమ్మకాయలు, 100 కిలోల ఉసిరికాయలు, 150 కిలోల అల్లం-వెల్లుల్లి పేస్ట్ ఉన్నాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ.2,25,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పట్టుబడిన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

"మార్కెట్లో లభించే బ్రాండ్ లేని, అనుమానాస్పద ఆహార పదార్థాలు, పచ్చళ్లను కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తక్కువ ధరకు వస్తున్నాయని కొని ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దు. నగరంలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ నిల్వ కేంద్రాలు లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతాం." అని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ మధుసూదన్ అన్నారు.

# 29న వరంగల్ కు నితిన్ నబీన్

- బీజేపీ జాతీయ అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



అక్షరదర్బార్, వరంగల్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వరంగల్ పర్యటనను చారిత్రాత్మక విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. నితిన్ నబీన్ ఈ నెల 29న వరంగల్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, రాష్ట్ర పార్టీ సూచనల మేరకు గురువారం వరంగల్ నగర కార్యాలయంలో వివిధ విభాగాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

**- విస్తృత ఏర్పాట్లు.. కమిటీల ఏర్పాటు**

వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. జాతీయ అధ్యక్షుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ఏర్పాట్ల పర్యవేక్షణకు నియమించాల్సిన సమన్వయ కమిటీల బాధ్యతలపై ఈ సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు, రత్నం సతీష్ షా, కందగట్ల సత్యనారాయణ, మంజుల రెడ్డి, బైరి మురళీకృష్ణ, జటోతు శ్రీనివాస్, త్రిలోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, రాణా ప్రతాప్ రెడ్డిలతో పాటు జిల్లా పదాధికారులు, వివిధ విభాగాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.